పిడివత్రిక అణ్ణార. 318832

Reg. No. 1118.

ఆంధ్రపత్రిక

Founder : K. NAGESWARA RAO

Vol. 30. ANDHRA PATRIKA, MADRAS. Tuesday, 21-12-1943 No. 220

ప్రభుత్వానికి ప్రజాభిప్రాయం పట్లగౌరవము

మద్యపాన నిషేధంరద్దువల్ల విదితమవుతున్నది

శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారి ప్రకటన

నెల్లూరు, డిసెంబరు 20 —

ప్రజాభిప్రాయానికి ఎట్టిగౌరవము ఇవ్వకుండ మద్యపాన నిషేధ చట్టాన్ని రద్దుచేస్తు ప్రభుత్వంవారు ప్రకటించిన ఉత్తరువును ఖండిస్తు మాజీమంత్రి శ్రీయుత బెజవాడ గోపాలరెడ్డిగారి క్రింది ప్రకటన గావిస్తున్నారు —

రాయలసీమలో చేరిన 5 జిల్లాలను ఆంధ్రవిశ్వవిద్యాలయంలో మరల కలుపవలయునని కోరుచు ఆంధ్రవిశ్వవిద్యాలయం సెనేటు సభవారు అడ్వైజర్ల ప్రభుత్వమును కోరియుండిరి. సెనేటు సభలో ఈ సూచన విషయమై యెవరు ఆక్షేపణ తెలుపలేదు. శాసనసభలోని రాయలసీమ జిల్లాల ప్రతినిధులుకూడ ఈ సూచనపట్ల తమ ఆమోదమును తెలిపియుండిరి కాని ఇది భిన్నాభిప్రాయాలతో కూడిన విషయమని యా ప్రజాప్రభుత్వమే ఈ సూచనను అమలు జరుపడం ఉచితమను కారణం చెప్పి, అడ్వైజరులు ఆంధ్రసెనెటువారి తీర్మానంపై ఎట్టి చర్య తీసికోలేదు

కాని మద్యపానని షేధ చట్టం విషయంలో ఈ సిద్ధాంతాలన్నిటిని ప్రభుత్వంవారు మర్చిపోయారు మద్యపానని షేధం అమలు జరుపడానికి ప్రయత్నించునట్లు కాంగ్రెసువారు ఎన్నికల సమయంలో వోటర్లకు వాగ్దానమిచ్చిరి శాసనసభలో కాంగ్రెసు మంత్రివర్గంవారు ప్రతిపాదించిన మద్యపాన నిషేధ చట్టానికి అన్నిపక్షాలవారు తమ ఆమోదాన్ని ప్రకటించి యుండిరి ఇప్పుడు కూడ మద్యపానని షేధచట్టంరద్దు కాకూడదనే గౌరవ సభ్యులందరి యొక్క అభిప్రాయమైయున్నది. ఈ విషయమై ప్రజాభిప్రాయము వెల్లడి యగుటకు ప్రభుత్వంవారు ఎట్టి వ్యవధి ఇవ్వలేదు. పై పెచ్చు ప్రభుత్వ చర్యపట్ల నిరసన తెలుపుటకు కూడ ప్రజలకు పూర్తి అవకాశం ఇవ్వబడలేదు

రాయలసీమ జిల్లాలను ఆంధ్ర విశ్వవిద్యాలయం లో చేర్చు విషయంలో ప్రజాభిప్రాయాన్ని ప్రభుత్వంవారు అణుమాత్రమైన అవదరింపలేదు.

అన్నిపక్షాలవారు మద్యపానని షేధాన్ని కోరుచుండగ ఏదో ముంచుక పోయినట్లు ప్రభుత్వంవారు ఈ చట్టాన్ని రద్దుచేశారు. ప్రజాభిప్రాయం అంటే ప్రభుత్వానికి ఎంతో గౌరవం !

పప్పూరు రామాచార్యులగారి విడుదల

అనంతపురం, డిశంబరు 20 —

సాధనపత్రికా సంపాదకులను శ్రీమాన్ తప్పూరు రామాచార్యులంగారు తంజావూరు జైలులో డిటెన్యూగా నుండిరి ప్రభుత్వము వారు ఏమరతులేకనే వారిని విడుదలచేసిరి. నిన్నశాత్రి వారు అనంతపురమునకు వచ్చిరి.

చీరాల రాజకీయఖైదీ విడుదల

చీరాల, డిసెంబరు 20 —

గత ఆగస్టు అల్లరుల సందర్భమున 2 సం॥ శిక్ష విధింపబడిన ఈ పూరి కాంగ్రెసువాది శ్రీ ఆనుముకొండ చంద్రయ్యగారు తమ 7॥ శాతాలను పూర్తిశాక పూర్వమే అనారోగ్యకారణమున ప్రభుత్వమువారిచే విడుదల చేయబడిరి వారు నిన్న అలిపూర్ జయిలు నుండి ఈ పూరు వచ్చిరి వారు చాలా చిక్కిసినదనముగా యున్నారు

రాష్ట్రీయమద్యనిషేధసభకు అనుమతి

మదరాసు, డిశంబరు 21:—

మదరాసులో రాష్ట్రీయ మద్యనిషేధ సభ దిశంబరు 27 వ తేదీన జరుపుటకు పోలీసుకమిషనరు అనుమతించెను. ఈసభకు రాజకీయపార్టీలన్నియు ఆహ్వానింపబడినవి.

అధ్యక్షతకు డిటెన్యూ ఎన్నిక

భాండ్వా, డిసెంబరు 20:—

జాగపూరు సెంట్రలుజైలులో డిటెన్యూగా నుండే శ్రీ భగవంతరావు మజోలీయం. యల్. ఏ. భాండ్వా మునిసిపలు అధ్యక్షుడుగా అధిక సంఖ్యాక ఓట్లతో ఎన్నుకోబడిరి.

డిటెన్యూను అధ్యక్షుడుగా ఎన్నుకొనుటకు యీ పురపాలక సంఘం రాష్ట్రంలో రెండవది. అమరావతి పురపాలక సంఘము డిటెన్యూ అయిన పీర్ వామన్‌లాస్‌గారిని మొదట ఎన్నుకొన్నది.

చిన్నచిన్న 501 సబ్బు ముక్కలనేకి, మరుగునున్న నీటిలో కరుగబెట్టుడు. ఈ సబ్బు నీరు తిరుగ మరుగుగించుటను నీళ్లలో నుంచుడు.



నీటిలో నంబర్లను చేతి ఉంగుటకు పర్యాయా సబ్బుతో రబ్బుసుడ్డను గుడ్డ, తెరువుతోనైనా యుండును.



ఊరిన వదలుటకు మీ వస్త్రాలను చేతితోనైనా వాడకెట్టుడు.



మీ బట్టలకు సబ్బు తగిలిన తాయుడు. ఇది మీ సబ్బుదను, బట్టలకు తూడ్ శ్రేయస్కరము.

అన్నిటికంటే నిజ ప్రధాన విషయము—ఇతరులకు అంటే సబ్బు ఆకర్షణగా నున్నది, మీ వస్త్రములు మరు. మరి మీ సొంత సబ్బు కొనుడు.

మీ సబ్బు తగినంతకాలము మన్నుచున్నదా ?

అనేకములైన ఇతర సబ్బులకంటె 501 సబ్బులు చాలకాలము మన్నును. దీనికి కారణము సులభగ్రాహ్యము. ఆడ పెద్ద సబ్బు పడార్థముకతిగియుండుటనే! కాని మితవ్యయి మెంతో చాల ముఖ్యమైన ఈరోజులలో మీరు తగిన లాభమును తీసికొనినచో వాటినింకను చాలకాలము మన్నునట్లు చేయగలరు. ఈ సులువను సూచనల ననుసరించుడు.

501 SOAPS

105 సబ్బులు కడ్డీలుగాను, ముక్కలుగాను, బిళ్లలుగాను పెట్టెలలో 501 స్పెషల్‌గాను, పలువిధములగు నాణ్యతలు రుచులను పరిశుభ్రము చేయుటకు సిల్క్ స్టాక్స్, అంతర్వస్త్రములను పోగొట్టుటకు కాల్బాలిన్, సబ్బులకూడ లభించును.

టాటాకో సేల్స్ డిపార్టుమెంటు,
మద్రాసు — సికింద్రాబాదు.

తాతాకో ఆయిల్ మిల్స్ కంపెనీ లిమిటెడ్., తాతాపురం-బొంబాయి.

No. F. S. 4128

త్వరలోనే అమెరిగారికి ఉద్వాసన

చర్చిలు అస్వస్థతవల్ల మంత్రివర్గంలో మార్పులు వెంటనే జరగవు

లండను, డిసంబరు 20 —

ఎటుదిరిగీ అమెరీ ఇండియా ఆఫీసు కొన్నివారాలలో వదలి వెళ్లుదిఖాయ మేనట కాని అతడు వెళ్లనతర్వాత ఇండియాపట్ల బ్రిటిషువైఖరి మార్పుచెందుతుందా అన్నది ప్రశ్న అని 'రేమాజ్ న్యూస్'లో వ్రాశారు

చర్చిల్ ఇంకా జబ్బుగా వున్నందువలన ఇదివరకు ఆశించినట్లుగా బ్రిటిషు మంత్రిమండలిలో మార్పులు చేయుట వీలుగా పడిందని తెలుస్తున్నది

బెంగాలులో క్షామం లేదా ?

బెంగాల్‌లో ఆహారపరిస్థితిలో విపరీతగడబిలియుందని, కొందరు ఆహారంతీక మరణిస్తున్నమాట వాస్తవమే అయినప్పటికి, ఆ విధంగా కొందరు ఎప్పటికి మరణిస్తూనే వుంటారనీ మాజీ ఇండియా గవర్నమెంటు ఆహారశాఖా కార్యదర్శి హాప్కింగ్ ఒక ప్రకటన చేశారు

"స్వరాజ్యభవనం"లో నుండి హాప్కిన్స్‌కు సమాధానంగా పత్రికా ప్రకటన అప్పుడే వెల్వడింది "ఇండియాలో తొమ్మిదంతరించలేదు వేలకొలదిమంది ఇప్పటికి మృత్యువాతబడుతూనేవున్నారు "

సర్ శర్మగారి ప్రచారం

భారత యుద్ధసన్నాహ ప్రచారంకోసం ఇక్కడకు వచ్చిన భారతప్రభుత్వ ప్రతినిధులపెద్ద సర్ శ్రీనివాసశర్మ బ్రిటనుప్రజలతో ఇలా చెబుతున్నాడు "ఇండియాలో కాంగ్రెసువాదులలో అతివాదులలో అతివాదికూడా జపాను యుద్ధంలో పాలుపొందవలెనని అనడంలేదు " (ప్ర వి)

ధాన్యం ధరల తగాదా

జిన్నాతో సింధుమంత్రుల సంప్రదింపు

కరాచి, డిశంబరు 20 —

ఆహారధాన్యాల ధరల తగాదావిషయమై సింధు మంత్రివర్గము నిన్నటిరోజున గావించిన ప్రకటన కేంద్రప్రభుత్వం తామవలంబించిన విధానము మార్పులేదని ఢిల్లీనుండి తగు సరిగా గావించిన ప్రకటనకు పర్యవసానముగా ఎట్టిచిక్కులు ఏర్పడునని దోచదు

ఇప్పటికె మంత్రివర్గానికి గవర్నరుకు అభిప్రాయభేదాలు ఏర్పడినవనే వార్తన అధికారవర్గాలవారు పరిహాసించుచున్నారు రాబోవు జనవరిమాసంలో ఇండియాగా ప్రభుత్వంవారు జరిపే ఆహారసభ లూ సమస్యనమల్లీ సవిమర్శగా చర్చించి నిర్ణయించేవరకు యిప్పటి ఏర్పాటే యుండగలదు ఆ సభకు సింధుప్రధాని స్వయముగా హాజరయ్యెదరు

గవర్నరుగారు యిదివరకే ఆహారశాఖను తన అధికారంక్రింద తీసుకొన్నారనే వార్తగాని ప్రధాని సర్ గులాం హుసేన్ హిదాయతుల్లాగారి విషయమై ఇండియా కార్యదర్శికి వ్రాశారనే వార్తగాని అధికార వర్గాలలో గుర్తుపడలేదు

జిన్నాగారి రాక

యం ఏ జిన్నాగారు తెనూరులో కలిసి విమానంలో యీగినం సాయంత్రం యిక్కడికి వచ్చారు సింధుప్రధాని, యితర లీగుమంత్రులు వారికి విమానాశ్రయంవద్ద స్వాగతం యొసగిరి

జిన్నాగారు రాగానే ప్రధాని సర్ గులాంహుసేను హిదాయతుల్లాగారు యితర లీగు మంత్రులు వారిని కలుసుకొని ఆహారధాన్యాల ధరల నిర్ణయంవిషయమై తమ మంత్రివర్గము అవలంబించిన వైఖరిని దీర్ఘంగా చర్చించారని తెలుస్తున్నది జిన్నాగారు మంత్రివర్గంవారి అభిప్రాయంతో ఏకీభవించారని ఎంబరుకు మన్నది

గవర్నరు ప్రసంగం

సింధుగవర్నరు ఆహారసమస్యగూర్చి జిల్లా యున్నతమండలిసభలో ప్రస్తావిస్తూయిట్లనుడినిరి నిర్భకులు పెరాశతో ధరలు, పెంచాలనే వారిమాటలను వినకుండా యుండరని ఆశిస్తున్నారు అలా మీరు ధరలు పెంచేయెడల మీరాష్ట్రమున్నపేదవారికిని, యితర రాష్ట్రాలలో తమంబల్ల మాడిపోతున్న జనులకు చెడుపుచేసిన వారగుదురు ఆహారపదార్థములను అన్నిచోట్లకు సరిగా సప్లయియునట్లును వాటికి యుక్తమైన ధరను నిర్ణయించుటయు ఎంతయు సాధనకు ఒక ముఖ్యమైన కార్యము.

అక్షరాజ్యాలకు విమానాలుండరాదు

రూజువెల్టు చర్చిలుగార్ల నిర్ణయము

వాషింగటను, డిశంబరు 20 —

రూజువెల్టున్నూ, చర్చిలున్నూ స్విట్జెర్లాండులోను, కైరోనగరంలోను సమావేశమై మాట్లాడినప్పుడు యీ క్రింది విషయములను నిర్ణయించారని "అమెరికను ఏవియేషను" అను అధికార ప్రమాణంగల పత్రిక యిలా వ్రాసింది —

యుద్ధానంతరం అక్షరాజ్యాలలో విమాన పక్రమ అనేది ఉండకూడదు ఆ దేశాలలో సాధారణ విమాన రవాణాకూడా ఉండకూడదు ఆ దేశాలకు ప్రజల రాకపోకలపై విమానాలు నాడవలసినంతే మిత్రరాజ్యాల విమాన సర్వీసులు నడుస్తూ ఉంటాయి అక్షరాజ్యాలలో విమానాల పోర్టులేవీ ఉండనేకూడదు

ప్రపంచంలో యుద్ధానంతరం ఖండాంతర విమానసర్వీసుల నన్నింటిని అమెరికాలోని అంతర్జాతీయ విమానరవాణాకు కంపెనీ మాత్రమే పూర్తిగా ఒప్పజెప్పుటకు వీలు లేదు అంతర్వ్యవహారభారం ఒక్క కంపెనీ నిర్వహించలేదు. అందువల్ల మిత్రరాజ్యాలు అన్ని కలిసి నిర్వహిస్తాయి

చియాంగు సందేశం

వచ్చినవిధం వింతగనుంది

రాజగోపాలాచారిగారి ప్రకటన

మదరాసు, డిశంబరు 20 —

సి. రాజగోపాలాచారిగారు యిట్లు ప్రకటించు చున్నారు —

"చియాంగుకాయిషెకు బ్రిటిషు ప్రభుత్వానికి భారతీయ కాంగ్రెసునాయకులకు సలహాయిచ్చుట క్రొత్తగాదు ఇదివరకనేకసారులు వారు సలహా దేయగలం, ఇచ్చియున్నారు చాన్సిలర్ చర్చిలుగారు చేయడం జరిగింది. ఇప్పుడు సందేశం వచ్చిన రీతి వింత గుంది, సీనాసేనాని ఒక భారతీయ రాయబారిద్వారా నిర్బంధంలో నున్నవారికి సందేశం పంపే జిట్టాగా అని ఆశ్చర్యంగా వుంది ఇటువంటి సమాచారం విదేశాలనుండి సెంసార్లు లు నిరోధించకుండా రావడం, లండనులోని డెయిలీ మెయిలు పత్రిక ప్రకటించడం చిత్రాస్తే, ఇంగ్లాండులో ప్రస్తుతం ఇండియా కార్యదర్శికి ప్రతికూలంగా శ్రామికపక్ష వర్గాలందు జరుగుచున్న ఆందోళన మరుగుపరచుటకు ప్రాతినిధులను లేవదీస్తున్నారేమో అని అనుమానం కలుగుతున్నది దీనికి నేనట్టే ప్రాముఖ్యత యివ్వను.

దక్షిణాఫ్రికా నుంచి ఆహారవస్తువులు

క్షామబాధితులకు సహాయం

జోహెన్సుబర్గ్, డిసెంబరు 21:—

బ్రిటిషు దక్షిణాఫ్రికానుంచి 10 లక్షల పౌనుల తూకం గల సబ్బాపాలన్నూ, 50 వేల పౌనుల తూకంగల క్షీరదుగ్ధమున్నూ ఉచితంగా దక్షిణాఫ్రికాప్రజలు ఇండియాలో క్షామబాధిత ప్రాంతాల ప్రజలకు పంచిపెట్టుట నిమిత్తంగా సప్లయి చేయుటకు వాగ్దానం చేశారు.

భారతదేశక్షామ నివారణకై దక్షిణాఫ్రికాలో దానములు చేసినవారు చాలామంది కలరు. కెప్ ప్రావిన్సువారు 10 వేల పౌనుల మొత్తం యిచ్చారు. ట్రాన్సువాలులో ఏర్పడిన భారతదేశక్షామ నివారణసమితి 10 వేల పౌనుల మొత్తం పంపించింది. వారి కందరికిని దక్షిణాఫ్రికాలోని ఇండియా హైకమిషనరగు సుభాతు అహమ్మదుఖానుగారు కృతజ్ఞతావందనములు సమర్పించిరి. ఇంకా చాలా భవనములో యం కావలసియున్నదనిన్ని ఈ రీతిగా దక్షిణాఫ్రికాను భారతదేశానికి పరస్పర సహకార సద్భావం వృద్ధియై, ఉభయదేశాలమధ్య వ్యవహార సమస్యలు సామరస్యంగా పరిష్కరించ కావలసని హైకమిషనరుగారు ఒక ప్రకటన గావించిరి.

వర్చిలుగారి ఆరోగ్యాభివృద్ధి

లండను, డిసెంబరు 20:—

చర్చిలుగారికి స్వస్థత తృప్తికరముగా కలుగుచున్నదని నేడు లండనులోని జనవరి 10 నెంబరు భవనమునుండి ప్రభుత్వము వారు ప్రకటించారు.

బొలివియాలో విప్లవం

అధ్యక్షునిఅరెస్టు : నూతన ప్రభుత్వస్థాపన

బోగోటా, డిశంబరు 21:—

దక్షిణ అమెరికాలోని బొలివియాలో ప్రజలు ప్రభుత్వంమీద తిరుగుబాటుచేసారు. ఈవిప్లవవారికి నాయకుడు డా॥ విక్టరుహాజ్ ఎస్టెన్సోరోగారు. ఈవిప్లవము ప్రజాస్వామ్య ధర్మరక్షణార్థమే యని డా॥ విక్టరుహాజ్ ఎస్టెన్సోరోగారు గవర్నమెంటు పనితీరును మేడమీదనుంచి ఉపన్యసిస్తు అన్నారు. ప్రాంత ప్రెసిడెంటను పెనరాండాను యీ విప్లవ పక్షమువారు తొలగించి మేజరు గుమల్ బెల్టో విల్లరోయెలుగారి నాయకత్వమున కొత్తప్రభుత్వం ప్రతిష్ఠించారు. క్రొత్త ప్రభుత్వానికి ఖజానా శాఖామంత్రిగా విక్టరు హాజ్ ఎస్టెన్సోరాగారు నిర్ణయింపబడిరి. అంతర్జాతీయ వ్యవహారాలలో బొలివియా రాజ్యం మిత్రమండలి పక్షమునకే ఉండునని విక్టరు హాజ్ ఎస్టెన్సోరాగారు తెలియజేశారు.

నిన్నటివరకు బొలివియా ప్రెసిడెంటు పెనరాండాను 5 గురు సాయుధభటులువచ్చి అరెస్టుచేసారు. ఇద్దరు మంత్రులను తొందరు సైనికాధికారులనుకూడా అరెస్టు చేసారు. ప్రెసిడెంటు ఎవరితోను మాట్లాడుటకు వీలు లేకుండా నిర్బంధించారు. పత్రికలలో యీ వార్తలు ప్రకటింపరాదని ఆజ్ఞాపించి ఆ పత్రికా కార్యాలయములవద్ద సోల్జరులను కాపలాఉంచారు. ఈ రహస్య విప్లవమును కుట్రను యావత్తు హాజ్ ఎస్టెన్సోరోగారే చేశారని తెలియుచున్నది. వీరే గవర్నరు పదవి స్వీకరించారు. విప్లవకారులు ఆ పైకి గాయుకు విరోధ నష్టం కలుగజేయలేదు.

ఫ్లాండిసు అరెస్టు

స్వతంత్ర ఫ్రెంచిప్రభుత్వంవారి ఉత్తరువులు

అల్జీర్స్, డిశంబరు 20:—

జూనియర్ ప్రధానిగా పని చేసిన పియరీ ఎతేను ఫ్లాండిసుగారు అల్జీర్సులోని స్వతంత్ర ఫ్రెంచి ప్రభుత్వమువారిచే అరెస్టు చేయబడినారే వార్త నిజమని రూఢియైనది. ఇదివరలో ఫ్రెంచి పశ్చిమ ఫ్రికాలో ఫ్రెంచి గవర్నరుగా పనిచేసిన బాయిదసు గారు కూడా అరెస్టు అయినారు. వారు మీదకు గాలిసేగాని స్వతంత్ర ఫ్రెంచి సేవలలో చుండ త్రిప్పివేయుచుడు గాలిసేవానిని ఎదిరించి పోరాడవలసినదిగా బాయిదసు గారు ఆజ్ఞాపించియుండిరి. అల్జీరియాకు ఇదివరలో గవర్నరుగా నుండిన పెయూటను గారు కూడా అరెస్టుచేయబడిరి. వీరు మధ్యధరసు అల్జీర్సులోని సైనికశాఖవారి కిందులో ఉంచబడిరి.

లండన్, డిశంబరు 21:—

అమెరికను సేవలు అరాకే విమానాశ్రయమును ఆక్రమించివని అధికార ప్రకటన యీదినం వెలువడుచున్నది. అమెరికను దండయాత్రి సేవలు అరాకే ప్రాంతమును యింకా ఆక్రమించివున్నవి ఇతోధికమైన సమాచారం లేదు.

ఆహారవిషయాలలో దేశం స్వయంసంపూర్ణం కావలెను

అఖిలభారతవర్తకసంస్థల మహాసభ తీర్మానాలు

కలకత్తా, డిసంబరు 20:—

నేటిదినం ఇచ్చట జరిగిన అసోసియేటెడ్ ఛేంబర్సు ఆఫ్ కామర్సు వార్షిక సమావేశంలో ఈ క్రింది తీర్మానాలు గావింపబడెను:—

సభలో వ్యాపారుల వ్యవహారసంబంధమైన తీర్మానము లనేకములు ఆమోదం పొందినవి. మొదట ఇంకంటాక్సు కేసుల అపీల్ విచారణ న్యాయస్థానాల విషయమై చర్చించి తీర్మానించారు.

ఆహారంలో దేశం స్వయంసంపూర్ణం కావలెను

ఎటువులు, తత్తుల్యములు అయిన వస్తువుల ఎగుమతిని నిషేధించి, భూమికి పత్తుర కలిగించే పదార్థములను దేశం దిగుమతి చేయించి, భారతదేశమును ఆహారంలో స్వయంసంపూర్ణంగా చేసే ఉపాయం చూడవలసిందని ప్రభుత్వాన్ని కోరుతూ సభలో మరొక తీర్మానం ఆమోదించారు. ఈ తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ రావ్ బహాదూర్ పి ముఖర్జీ ఇలా అన్నాడు: "యుద్ధానంతరం కొన్ని సంవత్సరాలు ఆహారం కొంతకుండుతీరుతుందని అంటున్నారు. అందుచేత వివిధ దేశీయప్రభుత్వములు ఇటీవల సమావేశమైనపుడు తమ తమ ఆహారపు ఆధారాలను అభివృద్ధి చేసుకోవలసినట్లుగా తీర్మానించుకున్నారు. ఇండియాలో సర్వేబ్ రాడికల్ కుడిపక్షార్థం ఎంత లభ్యమయ్యేది బాగా విచారించి తెలుసుకోవలసి వున్నది."

పారిశ్రామిక యంత్ర సామగ్రి వెండి బంగారాలు దిగుమతి కావలెను

దేశంలో ద్రవ్యోల్బణమును అరికట్టడానికి ప్రభుత్వం ఈ పరకు చేసిన పనులు కాక, ఇప్పుడిక శీఘ్రంగా వెండి బంగారాలను పారిశ్రామిక యంత్రసామగ్రిని దేశంలోకి దిగుమతి కానిస్తేనే నాణెములు అధిక చలామణి బాధ పూర్తిగా పోదని సభలో మరొక తీర్మానం ఆమోదించారు.

అధికలాభాలపన్నుల యుద్ధానంతర పునర్నిర్మాణం యుద్ధ ప్రమాద భీమా లేదు మార్కుల రిజిస్ట్రేషను గురించి తీర్మానాలు గావింపబడెను. వ్యాపారస్థులు ప్రలోభపెట్టిపోను ఉపయోగించుటకు ఇంకను ఎక్కువ పదుపాయము తీర్చబడినని మరొక తీర్మానంగావింపబడెను.

పునర్నిర్మాణం

యుద్ధానంతరం, దేశంలో దారిద్ర్యం, నిరక్షరాస్యత, వ్యాధిచే పీడనలేకుండా చేయడానికి పారిశ్రామిక అభివృద్ధిని కలుగజేయడానికి పునర్నిర్మాణ కార్యక్రమాన్ని నిర్ణయించుకొనే నిమిత్తం ఒక కమిటీని ప్రభుత్వం నియమించవలెనని సభలో మరొక తీర్మానం ఆమోదించారు.

అధ్యక్ష, ఉపాధ్యక్షుల నిర్ణయం

ఈ పర్యాయం చేలరుకు బెంగాల్ శాఖ అధ్యక్షుని, మద్రాసు, కరాచీశాఖలు చెరి ఒక ఉపాధ్యక్షుని నియామకం చేయవలసినట్లుగా నిర్ణయించుకోవడమైనది.

ప్రభుత్వనిర్వహణంలో అనధికారుల సహకారం

ప్రభుత్వంపొందడం అవసరం

అసోసియేటెడ్ కామర్సు ఛేంబర్సు సమావేశంలో అధ్యక్షుని ప్రసంగం

కలకత్తా, డిశంబరు 20:—

ఇప్పటికన్న ఎక్కువగా మనుష్యులు అనధికారులపై ఆధారపడి ప్రభుత్వం ప్రవర్తించుకోవలసిన అగత్యం వున్నదనీ, సైనికశాఖ, వైమానికశాఖ, సప్లయిశాఖలు తమకు తెలియని వ్యాపారవిషయంలో కల్పించుకొని స్వేచ్ఛగా తమకు కావలసినవి రిక్విజిషన్ ద్వారా తెప్పించుకోవడంవల్ల చాల మనస్పర్థలు పుట్టినవనీ, యుద్ధం సరిహద్దు దాటి అవలకు సాగినకొద్దీ ప్రజలు ప్రభుత్వానికి ఇతోధికంగా సహకారం జేయడానికి ఉత్సుకులు కాగలరనీ, ప్రభుత్వం సైతం అనధికారులయందు ఇతోధికవిశ్వాసంవుంచి నటించుకోవలెననీ అసోసియేటెడ్ కామర్స్ ఛేంబర్స్ (వ్యాపారులసంస్థ) సభలో బర్డర్ ప్రసంగించాడు.

ప్రభుత్వం: రిక్విజిషన్

బర్డర్ తన ప్రసంగంలో ఇంకా ఇలా అన్నాడు. "యుద్ధానంతర ఆర్థికాస్థితిని గమనించి విశాలదృష్టితో రిక్విజిషన్‌పాలసీని ప్రభుత్వం అమలుపఱచవలెను. రిక్విజిషన్ చేసిన అన్నిరకము లైన ఆస్తికి సరిపోరం ఇచ్చేపద్ధతిని సంప్రదింపులద్వారా ఉభయపక్షములు తీర్మానించుకొనే పద్ధతి అవలంబించవలెను. ఇదివరకే పద్ధతి నిర్ణయమైవుంటే తక్షణం పరిహారం ఇచ్చివేసినట్లు ప్రభుత్వం చూడవలెను."

సభ సంస్థ వార్షికసమావేశ సందర్భంలో జరిగింది. వైస్రాయి ప్రారంభోపన్యాసమిచ్చాడు. బెంగాల్ గవర్నర్, కేంద్ర సప్లయిమెంబర్ సర్ రామస్వామి ముదలియార్, ఆహారశాఖాసభ్యుడు సర్ శె. పి. శ్రీవాస్తవ, బెంగాల్ ప్రధాని, వైస్రాయిగారి ఇంకా ఇతర ముఖ్య కేంద్ర రాష్ట్రాలు అధికారవర్గం సభకు హాజరైరి.

కలకత్తాలో చావులు

కలకత్తా, డిసెంబరు 20:—

కలకత్తాయందలి పలు ఆసుపత్రులలో నిన్న 15 మంది నిరుపేదలు రోగులు చనిపోయారు. 28 మంది కొత్తగాచేరిరి. అట్టి వారు 3 మంది ఆసుపత్రులు వదిలివెళ్లిరి.



కావలెను

బెజవాడ మ్యునిసిపాలిటీ

సెకండరీ గ్రేడు, హైయరుగ్రేడు టీచర్లు - స్త్రీలును, పురుషులును, ఏ కులస్తులైనను - కావలెను. ఉద్యోగములు ప్రస్తుతము తాత్కాలికమైనవి. దరఖాస్తులు, ప్రతి యొక్కటియు రు. 1 రుసుము చెల్లించి ఆరునీరుతోను, దరఖాస్తుదారుని కులము, వయసు, పూర్వానుభవము మొదలగు పూర్తి వివరములతోను, ది 28-12-43 లోపుగా అందునట్లు పంపవలెను.

మ్యునిసిపల్ ఆఫీసు, బెజవాడ, 18-12-43 | (సం) ఎ. రాఘవరెడ్డి, కమీషనరు,

మెండరు

మద్రాసు సిటీలోను, బైటను గల గవర్నమెంటు ఆస్పత్రులకు 1944 ఏప్రిల్ 1 వ తేదీలగాయితు 1945 సం॥ మార్చి 31 వ తేదీవరకు కావలసిన ఆహారపదార్థములు యితర ఆస్పత్రి వస్తువులు సరఫరాచేయుటకు 1944 సం॥రము జనవరి 8 వ తేది సోమవారము మ॥ 2 గం॥వరకు ఆయా హాస్పిటల్ సూపరింటెండెంటుగార్లచే టెండర్లు తీసికొనబడును.

మద్రాసు, రిజర్వుబ్యాంక్ ఆఫ్ యిండియాలో గాని, ఇంపీరియల్ బ్యాంక్ ఆఫ్ యిండియా తాలూకుయే బ్రాంచీలో గాని, యే గవర్నమెంటు ట్రెజరీలోగాని, మద్రాసు గవర్నమెంటు ఖాతాలో "XXVII Medical - Miscellaneous" పద్దుక్రింద, ఒకరూపాయ కట్టి, సదరు చలానారశీదును ఆయా ఆస్పత్రులకు పంపిన యెడల టెండరు మరతుల అచ్చుకాపీ, ప్రతి ఆస్పత్రికి కావలసిన వస్తువుల షెడ్యూలు, రెండుఫారముల టెండర్లు సప్లయిచేయబడును.

కుష్ఠు, బొల్లివగైరా

మేహమచ్చలు, సెగ, సవాయివ్యాధులకు గ్యారంటి చికిత్స: క్యాటలాగు ఉచితము. జి. వి. రెడ్డి, ప్రొప్రయిటరు, బి. రెడ్డి & కో. (రిజిస్టర్డు) గోపాలపురం, తూ॥ గో॥ జిల్లా.

ఉచితము

మా రేడియం స్యూగోల్డు, అధరణాలను అమ్మి నెలకు రు. 800/-లు గడించుకొనండి ఇది గీటురాళ్ళపై అపలంబంగారంవలె మండి తీరగలదు, లేదంటే చేయనగును. 6 తులాల రేడియంగోల్డు ఒక జత ఫ్యాన్సీగాజులు, ఒక జత చెవిపోగులు, రెండు క్రొత్త ఉంగరాలు శాంపిలుగా పంపబడును. క్యాటలాగు పూర్తివివరాలు ఉచితము. 2(2-111)

NEW GOLD WORKS Ltd., P. B. 240, Lahore

పాలసుగంధితైలం

పవామేహము, మేహపొడలు, మచ్చలు, చర్మరోగములు, క్లీబత్వములు మొదలగు వాటిని ఖండించుటలో సజాయుధం. 20 తు॥ డబ్బీకు 1-12-0. వి. పి. తో 0-9-0

పి. శి. ఏ. అండ్ కంపెనీ, ఆయుర్వేదవనౌషధాలయం, పెరిదేవి, నెల్లూరుజిల్లా.

- కళ్లను శుభ్రపరచును.
- దృష్టిని గుణపరచును.
- కన్నుల యెఱుపును తగ్గించును.
- తలనొప్పి మాన్పును.

సీసా రు. 2-7-0. పో. ఖ. 543, బొంబాయి.

సోల్ యింపోర్టరు ఏజంట్లు: బ్రైట్ సన్ అండ్ కో., 117, ఆర్థర్‌రోడ్, బొంబాయి.



బంగారు వెండి ధరలు

నిన్నటి, డిసెంబరు 21		1-0 రు.
సరకు 1-8	(టోకు ధర)	50-0-0
సరకు 1-8	(బిల్లర్ ధర)	50-2-0
షెట్లా బంగారు	(తులం)	72-14-0
గోల్డు మోహరు 1-8		72-4-0
సీమవెండి తులము 100-8		1-12-0
నీటి తులం		1-2-0

గంటల పంచాంగం

స్వభాను సం॥ మార్గశీర్ష బ॥ దశమి 1943 సం॥ డిసంబరు 22 బుధవారం

బు॥ దశ 1-54 చిత్త మ 2-34 వర్జ్యం రా 8-26 ల 10-6 ప.

బ॥ ఏకాదశి డిసంబరు 23 గురువారం

గు॥ ఏ మ 2 22 స్వాతి మ 8 30 వర్జ్యం రా 9-16 ల 10-54 ప.

ఆంధ్రపత్రిక

స్వభాను సం॥ మార్గశీర్ష బ॥ నవమి మంగళ వారము

ఆశాభంగకరం

ప్రతివత్సరమును కలకత్తాయందు జరుగు అస్సోసియేషను చాంబర్సు ఆఫ్ కామర్సు వార్షికసమావేశము నకు భారత రాజప్రతినిధి హాజరగుటయు, భారత రాజ్యాంగ సమస్యలగురించియు, ప్రభుత్వకార్య విధానముల గురించియు నచట దీర్ఘముగు ప్రసంగము గావించుటయు, పలువత్సరములుగ సంప్రదాయముగ నున్నది. దానిని పురస్కరించుకొని, ఈ వత్సరము నూతన రాజప్రతినిధి వర్తకమండలి సమ్మేళనమున గావించు మొట్టమొదటి బహిరంగోపన్యాసమున ప్రస్తుత రాజ్యాంగసమస్యలయెడల తానవలంబింపదలచిన విధానము నెల్లడించునని చాలమంది ఆశించియుండురు. అట్టివారి కందరికిని నిన్న రాజప్రతినిధి కలకత్తాయందు గావించిన ప్రసంగము చాల ఆశాభంగకరమగుట గ్రహించుట నిశ్చయము.

వేవలు ప్రభు వీ ప్రసంగమున, పడమటిదిక్కో పాయుద్ధరంగములనుండి తూర్పున పసిఫిక్ రంగములవరకును సంగ్రామ పరిస్థితుల నేకరువుపెట్టెను. ప్రస్తుత మీ దేశమున నేర్పడిన బాగ్గుకరవు మొదలు జపాను నోడించుటకు గావలసిన బ్రహ్మాండమగు సన్నాహముల వరకును అద్భుతముగ వర్ణించెను. కాని భారతీయుల సందేహమును కలవరపరచుచున్న రాజ్యాంగ సమస్యల గురించి గాని, భారతజాతీయ హృదయము నంతను ఘూర్ణిల్ల జేయుచున్న జాతీయ వాయువుల సర్పంధముల గురించి గాని, ఒక్క భారతీయులనే గాక, అమెరికా మొదలగు మిత్ర రాజ్యముల గూడ ఆందోళన పరచుచున్న రాజ్యాంగ ప్రతిష్టంభనను వారించు సంకల్పమును గురించి గాని ఒక్క మాట మైనను వీ ప్రసంగమున గనుపింపక పోవుట విచిత్రము.

భారత రాజకీయముల గురించి తా నిటులు మౌనము వహించుటకు, కారణములు వివరించుచు - భారత స్వపరిపాలనా కయములపై తనకు సానుభూతి లేక పోవుట గాని సంగ్రామ సమయమున రాజకీయాభివృద్ధి సాధ్యము గాదను భావము గాని ఇందుకు కారణము గాదనియు, ప్రస్తుత మీ సమస్యల గురించి ప్రస్తావించుట వలన వాని పరిష్కారము ఇదివరకుకంటే సులభతరము గాదను కారణము చే తా నా విషయముల వదలివేసితి నని యు, అనుచే నా విషయములు వదలి, జపానుపై విజయయాత్ర సాగించుటకు భారతీయు లందరు సమకూడ వలసినదనియు, ప్రస్తుత సుదీర్ఘయుద్ధ మగుటచే ఆందరకును ప్రధాన లక్ష్యముగ నుండవలెనియు రాజప్రతినిధి సూచించెను. కేవలము, భారత రాజకీయముల స్థితికి సంబంధించి వివరిత్రోపంటి మాత్రమే నొనర్చి వదలివేసి నట్లు గనుపడుచున్నది.

రాజప్రతినిధులును, ఎమెరీ వంటి గడ్డకట్టిన ఆంగ్లసామ్రాజ్యవాదు లును మూడు వత్సరములుగ పాడుచున్న పల్లవిని యెక్కువ భేదము లేదు. రాజ్యాంగాభివృద్ధికి సంగ్రామ పరిస్థితులు ప్రతిబంధకములు గావనియు, సంగ్రామానంతర మైనను ప్రతిష్టంభన వెంటనే తనంతదానుగ పరిష్కార మగునని తలచుట భ్రమ యనియు వేవెల్ ప్రభువే అంగీకరించెను. అట్టిచో, దేశీయ నాయకుల విడుదలచేసి రాజ్యాంగ సమస్యను సంగ్రామానంతరమువరకు వాయిదా వేయక వెంటనే పరిష్కరించుట కెత్నించి - భారతజాతీయాశయములపై తనకు గల సానుభూతిని ఆచరణయందు కన్పరచుట రాజప్రతినిధి కర్తవ్యము గాదా! భారత రాజ్యాంగసమస్యను తన ప్రసంగమునుండి వదలివేసినంత మాత్రమున, వ్యవహారములు చక్కబడునా? రాజకీయసమస్య తేలనిది, వివిధ పక్షములు ప్రభుత్వయంత్రమునే పరిపాలనా బాధ్యతలను వహించుటగాని, సంగ్రామనిర్వహణమున కన్నిసక్షముల సహకారమును ఆకర్షింప గల్గుటగాని అసాధ్యమని గత మూడువత్సరముల చరిత్రయు నెల్లడించుట లేదా?

ఖెర్సను రష్యనుల వశమైనది

లట్వియా సరిహద్దు చేరుకొన సోవియటుల అతురత

లండను, డిసెంబరు 20:— నీపరునది ముఖద్వారమునున్న ఖెర్సన అను ముఖ్యమైన పెద్ద రేవుపట్టణమును జర్మనుసేనలు ఖాళీచేసి వెళిపోయినవనీ నేడు జర్మను వార్తాసంఘము ప్రకటించింది.

నెవెలు ప్రాంతాన రష్యనువురోగమనం

ఉత్తర ఉక్రెయిన్‌లో నెవెలు-వైటెబ్స్కు రైలుమార్గము వెంట రష్యనుసేన నిన్న 30 మైళ్లు ముందుకు పోయినది. నెవెలుకు 60 మైళ్లు దక్షిణంగా వైటెబ్స్కు నగరం కలదు. ఇదిపోలెండు సరిహద్దుకు చాలా చేరువలో ఉన్నది. ఇది జర్మనులకు చాలా బలమైన రక్షణస్థానంగా ఉంది. నెవెలుకు నైరృతిగా 60 మైళ్ళదూరములో పోలోట్స్కు నగరం కలదు. ఇది రైలుజంక్షను. ఇచటి ఒక రైలుమార్గము పోలెండు ముఖ్యపట్టణమగు వార్సాకు పోతున్నది. ఇంకొక రైలుమార్గము లట్వియాకు ముఖ్యపట్టణమైన రీగాకుపోతున్నది. అందువల్ల యీపోలోట్స్కు రైలుజంక్షనుదైపుకు రష్యనుసేనలు పోవుచున్నవి. ప్రస్తుతం వైటెబ్స్కుకు వాయవ్యంగా 32 మైళ్లదూరములోనున్న సెలిస్కీవద్దకు రష్యనుసేనలు చేరియున్నవి. నెవెలుకు దక్షిణమునను, యీశాన్యమునను కూడా రష్యసేనలు విజృంభించుచున్నవి. ఈ విధంగా వైటెబ్స్కును రెండువైపులను డీరాజు అవరించుటకు రష్యనుసేన ప్రయత్నించుచున్నది. వీలైనంత శీఘ్రంగా లట్వియా సరిహద్దులకు చేరవలెనని కూడా ప్రయత్నించుచున్నవి. గత 6 దినములనుండి నెవెలుకు దక్షిణంగా తీవ్రయుద్ధం జరుగుచున్నది.

వైటెబ్స్కు రష్యా వశమైనది

వైటెబ్స్కు నగరం రష్యనుల వశమైనట్లయితే మ్యాలోనున్న ఓర్షా, మొగిలేవు, జ్లోబిను మొదలైన రక్షణస్థానములను జర్మనులకు కాపాడుకొనజాలరు.

వైటెబ్స్కు నగరం చుట్టును 10 మైళ్ల దూరంలోపల జర్మనులు ఫిరంగుల వరుసలను ఏర్పాటుచేసికొని చాలా బందోబస్తుచేసి కొనియున్నారు.

దక్షిణరష్యాలో క్రిమోగ్రాడువద్ద జర్మనులు ఎదురుదాడులను జరిపిరి. గాని రష్యనులు వారిని తిరిగి వెనుకకు తరిమివేసిరి.

డిసెంబరు 19 తేదీని రష్యాలోని అన్ని రంగములందును జర్మనులతాలూకు 82 టాంకులు 27 విమానాలు ధ్వంసమైనవి.

జపాను నగరాలను ప్రజలు ఖాళీచేస్తున్నారు

వంకింగు, డిసెంబరు 19:— జపానులోని అనేక ముఖ్యనగరాలను ప్రజలు ఖాళీచేయవలెనని జపాను ప్రభుత్వం ఉత్తరవు జారీచేసింది. ఈ ఉత్తరువును ఉల్లంఘించినవారు సైనికశాసనం ప్రకారంగా శిక్షింపబడుదురని ప్రకటించారు. మిత్రవిమానాలు జపానులోని నగరాలమీదకు దండెత్తివచ్చి బాంబులువేయగల వనే భయంచేత యీ ఉత్తరువులు జారీ చేయబడినట్లు ఊహింపబడుచున్నది.

ఓర్టోనా ఆక్రమణ

ఇటలీలో అష్టమసైన్యం వివరాలు

అల్జీర్సు, డిశంబరు 20:— ఒర్సోగ్నానుంచి ఓర్టోనావరకు పోయే రహదారిమీద బ్రిటిషు అష్టమసైన్యం ముందుకు పోవుచున్నది. ఓర్సోగ్నాను ఆక్రమించినది. ఇంకా ఉత్తరంగా 6 మైళ్లు ముందుకుపోయి కౌన్సాల్వీ అనే గ్రామాన్ని ఆక్రమించింది. నేడు ఓర్టోనాపట్టణమును కూడా బ్రిటిషుసేన ఆక్రమించినది. దీని తర్వాత అడ్రియాటిక్కు కోస్తామీద పెస్కారా అను పట్టణము కలదు. దానిని కూడా ఆక్రమించినట్లయితే, పెస్కారా నుంచి రోముకు రైలుమార్గ మొకటి ఇటలీదేశమునకు అడ్డముగా పోవుచున్నది.

ఈ బ్రిటిష్ అష్టమసైన్యం యుద్ధం చేయుచున్న రంగములలోనే పెద్దపెద్ద టాంకులు పరిశీలనలు పోరాడుచున్నవి. జర్మనులకు యీపోరాటంలో చాలా నష్టము కలుగుచున్నది.

అమెరికను పంచమసైన్యం సాన్‌గెట్రోను నిన్న ఆక్రమించినది. దీనితర్వాత సాన్ విట్టోరు అనే గ్రామముకలదు. సాన్ విట్టోరును పట్టుకొనుటకై అమెరికనుసేన ముందంజ వేయుచున్నది. ఇచటినుండి 6 మైళ్లలో కాసినో అను పట్టణం కలదు. కాసినోనుంచి రోము నగరమున కొకరైలుమార్గం నూటిగా కలదు. సాన్ విట్టోరు గ్రామం అమెరికను సేన వశమగుటకు సిద్ధంగావున్నది.

వెనాఫ్రోకు ఉత్తరంగా అమెరికనుసేన 3 మైళ్లు ముందుకు పోయెను. ఈ ప్రాంతంలోనే ఫ్రెంచి సేనలు పోరాడుచున్నవి. ఒక కొండ కనుమను పట్టుకొనుటకై పోరాడుచున్నవి. జర్మనులు పొందరగా పారిపోవుచు హతులైన జర్మను సైనికులను కూడా పాతిపెట్టకుండా పోయిరి.

అమెరికను పంచమసైన్యం పోరాడుచున్న రంగంలో మబ్బులు ఇంకా అవరించి ఉన్నాయి. నేలమీద బురదమాత్రం ఎండుచున్నది.

ఇన్స్‌బర్గు ఆగ్స్‌బర్గులపై మిత్ర విమానదాడి

లండన్, డిశంబరు 20:— ఇన్స్‌బర్గు ఆగ్స్‌బర్గు పట్టణాలపై నిన్న విమానదాడి జరిగిందని ఉత్తరాఫ్రికాయందలి మిత్రయుద్ధకార్యాలయప్రకటన యిట్లు తెలుపుచున్నది:—

ఇన్స్‌బర్గు పట్టణము ఆస్ట్రియన్ టిరోలుకు ముఖ్యపట్టణముగాను ఇటలీనుండి జర్మనీకి వెళ్లే బ్రెన్నెరు రైలుమార్గమందు ప్రధాన స్టేషనుగా నున్నది. గత బుధవారం ఆస్థలం తీవ్రంగా బాంబులు చేయబడెను. పశ్చిమోత్తర ఆఫ్రికా విమానదళము రైల్వే లక్ష్యాలను అనాదు బాంబుచేసినవి.

ఆగ్స్‌బర్గు జెన్నరు కనుమకు దండమైళ్లు ఉత్తరంగా నున్నది. మధ్యధరాసముద్రం మీదుగా మిత్రవిమానాలు జర్మనీలో కి యింతదూరము వెళ్లుట యీ దాడిలోనే జరిగెను. ఉత్తరాఫ్రికానుండి వెళ్లిన విమానాలు జర్మనీ పారిశ్రామిక పట్టణంమీద దెబ్బతీయుట యిదియే ప్రథమము. జర్మనీపై యిరువైపులనుండి యిక దాడులు సాగగల దనే భయం యిపుడు ఫలించుచున్నది.

'నేను అధికారం వదలుకోను'

—మార్షలు పెటెను

లండను, డిశంబరు 20:— స్విజర్లాండు రేడియో యీ క్రిందికీర్తిగా ప్రకటించింది. మార్షలు పెటెనుగారివద్దకు ఒక రాయబారివద్దము వచ్చి మాట్లాడగా పెటెనుగారిలా అన్నారు. నేను నాఅధికార పదవిని విడవనాడి పోవుదునన్నమాట అసత్యం. ఫ్రాన్సుదేశానికి సేవచేయుటకై నేను జీవితమును అంకితముచేసితిని. నేను సంకల్పించిన కార్య మింకను పూర్తిగా నెరవేరలేదు.

అ. భా. హిందీ సాహిత్య సమ్మేళనం అధ్యక్షుని ఎన్నిక తగాదా

అలహాబాదు, డిశంబరు 19:— జయపూరులో జరుగనుండే అ. భా. హిందీ సాహిత్య సమ్మేళనం అధ్యక్షుని ఎన్నిక సందర్భమున జాఖలుఅయిన బాలెట్ గాగితములను స్థానిసంఘం క్రమంగా లేనని త్రోసివేసిన చర్యపట్ల అసమ్మతి తెలుపుటకై మహారాష్ట్రులనందరి "ప్రభాకర్" పత్రికకు చెందిన శ్రీకన్యాలాలు మిశ్రాగారు ప్రాయోపవేశదీక్ష పూనాలని నిశ్చయించి పని చేయుచున్నది. ప్రస్తుతం అలహాబాదులో ఉన్న అ. భా. హిందీసాహిత్య సమ్మేళనపు అధ్యక్షుడు పండిత జవహర్‌లాలు చతుర్వేదిగారు శ్రీ మిశ్రాగారు అలహాబాదుకు వెంటనేవచ్చి తనతో మాట్లాడవలెనని తంతి పంపారు. స్థానిసంఘంవారు అధ్యక్షుని ఎన్నిక బాలెటు పత్రములు సరిగాలేవని త్రోసివేసి మరొక సమయమున అధ్యక్షుని ఎన్నిక జరుపుటకు నిశ్చయించినందున క్రమబద్ధంగా జయపూరిలోనంతకు జరుగవలసినపని ఈ క్రమము నుండుకూ చేయబడెను.

రాజమండ్రి మునిసిపలు చేర్మనుపై అవిశ్వాసం

తీర్మానం అధిక సంఖ్యాకులచే ఆమోదింపబడెను

[మా విలేకరులవద్దనుండి]

రాజమహేంద్రవరము, డిసెంబరు 20:— రాజమహేంద్రవరం మునిసిపల్ వైస్ చైర్మన్ రావుసాహేబు చుక్కా అప్పల స్వామిశర్మగారిపై మనకు విశ్వాసము లేదని శ్రీ ఎర్రం పార్థసారథిగారు మరి 17 మంది సభ్యులు సంపిన విశ్వాసరాహిత్య తీర్మానము నేటిమునిసిపల్ అసాధారణ సభలో చర్చకు వచ్చెను. రాజమండ్రి సబ్ డివిజనల్ మేజిస్ట్రేటు శ్రీ ఏ. ఉద్దుసరామన్ పిళ్లగారి సభ కార్యక్రమతవహించిరి.

డిసెంబరు 15 వ తేదిని శ్రీ బెజవాడ పంకటస్వామిగారు పంపిన రాజీనామా అంగీకరించబడెనని యు వారి కొన్ని లక్షణాలు కారణియు. అందు చేత వారు సభలో పాల్గొనుటకు వీలుకాదనియు అధ్యక్షులు నుడివిరి. తాము రాజీనామా పంపలేదనియు, ఆకారితమును ఎవరో సృష్టించియుండిరనియు శ్రీ బెజవాడపంకట స్వామినాయుడుగారు నుడివిరి.

విశ్వాసరాహిత్య తీర్మానమును శ్రీ ఎర్రా పార్థసారథిగారు ప్రవేశపెట్టిరి. కొంతచర్చ జరిగిన పిమ్మట విశ్వాసరాహిత్య తీర్మానమునకు 19 మంది అనుకూలముగను, శ్రీ రెడ్డిగారు న, వారి సోదరకాన్సిలరు శ్రీ చుక్కా నరసింహంగారు వ్యతిరేకముగను వోటుచేసిరి.

విశ్వాసరాహిత్య తీర్మానముపై చర్చ ముగిసినదని అధ్యక్షులు నుడివిరి.

మదనపల్లిలో పౌరసభ

మదనపల్లి, డిసెంబర్ 20:— మద్యనిషేధమును తొలగించినందున ప్రభుత్వచర్యను నిరసించుటకుగాను నిన్నటి దినం సాయంకాలం యూనియన్ ఆఫీసు హాలులో శ్రీ సి. రామారెడ్డిగారి అధ్యక్షతను ఒక పౌరసభ జరిగెను.

తెలుగుదేశం భూషణం, యం. వి. పాపన్న పంతులు, ఇండియన్ సీతారామరావు, ఆర్. నరసింహారెడ్డిగార్లు పన్యాసించిన పిమ్మట నిషేధాన్ని తొలగించిన ప్రభుత్వచర్యను గర్హించుచూ ఒక తీర్మానము ఏకగ్రీవముగ ఆమోదింపబడెను.

తిరుపతి పురపాలక సంఘ నిరసన

తిరుపతి, డిసెంబరు 20:— ఈ దినము తిరుపతి పురపాలక సంఘ తీర్మానసమావేశం జరిగింది. ప్రభుత్వం వారు మద్యపాన నిషేధచట్టమును రద్దుచేసినందులకు తమ నిరసనను తెల్పుచూ దానిని మరల అమలులో వుంచవలయునని కోరుతూ తీర్మానంచేసిరి. దీనివల్లను ఈ చట్టంవల్ల అనేక లాభములు పొందుచుండినియు, ఆ చట్టమును రద్దుచేయుటవల్ల వారికి కష్టములు కలుగుననియు తీర్మానంలో తెలపబడెను.

చిరతానూరులో మద్యసభ వాయిదా

చిరతానూరులో మట్టుపట్టను కలరా వ్యాధి విశేషంగా వ్యాపించియున్నందున అక్కడ ప్రతియేటు జరుగే శ్రీమన్ మధ్వసిద్ధాంతోన్నాపినీ సభ వార్షికసమావేశమును చిత్తూరుజిల్లా మేజిస్ట్రేటు నిషేధించియున్నారు. గనుక యీపంచత్సరపు సభ వాయిదా వేయబడినది. సభ తిరిగి ఎప్పుడు జరుగు ననే విషయం తరవాత వెల్లడింపబడును. అని గౌరవకార్యదర్శి శ్రీ బి. వి. కొండారావుగారు తెలుపుచున్నారు.

మహాత్మభాషలో విద్య - ఇంటర్ యూనివర్సిటీ బోర్డు తీర్మానం

హైదరాబాదు, డిసెంబరు 18:— నిన్న మధ్యాహ్నము ఇంటర్ యూనివర్సిటీ బోర్డుయొక్క తుది సమావేశము జరిగినది. బోర్డువారు కాలేజీ తరగతుల వరకు విద్యార్థులకుమాతృభాషద్వారా విద్య గరపబడవలెనని తీర్మానించిరి. (జేళభాషలలో విద్య గరపబడవలెనని తీర్మానం జరిగినట్లు ఎస్సోసియేటెడ్ ప్రెస్‌వారు పంపినవార్త సరియైనదికాదు).

ఆంధ్ర యిన్సూరెన్సుకంపెనీ చీఫ్ ఏజంటుగారగు శ్రీ గాడేపల్లి జగన్నాథంగారు, శ్రీ లక్కరాజు సుబ్బారావుగారికి ఆంధ్ర ఇన్సూరెన్సు ఇన్డియనులో పంచదొపరికి, పలువురు ప్రముఖుల సమక్షంలో పాల్గొనిరి.

ఆంధ్రవిజ్ఞానసమితి-విజ్ఞాన మహోత్సవము

మదరాసు, డిశంబరు 21:— మద్రాసు సమితివారు 1944 జనవరి 6 తేదీనుండి ఏకాదశి: మొదలు 14 వరకు క్రమంగా సంక్రాంతివరకు విజ్ఞాన మహోత్సవము శ్రీయుత గోపాల్ ఎస్. కేసరిగారి ఆధ్వర్యమున (163, రాయపేట హైరోడ్డు, మైలాపూరు) జరుపుదురు. ఆ సందర్భమున ఎమ్మెస్సు సంగీత పోటీ పరీక్షలు, ఏకాంకనాటికల పోటీ పరీక్షలు, వక్తృత్వ పోటీలు, ఏకపాత్రాభినయం పోటీలు, నాటకములు, సంగీత కచేరీలు, పలువురు మిత్రులవలె పనుచేయవలసిన కార్యదర్శి గారు ప్రకటించినారు.

స్థానిక వార్తలు

మదరాసులో రాజకీయసభ జరిపినందుకు శిక్ష

మదరాసు, డిసెంబరు 21:— మదరాసులో తిరువళిక్కేణి చీటియందు డిశంబరు 8 వ తేదీన రాజకీయసభ జరిపినందుకు అరెస్టుచేయబడిన 55 మందిలో ఒకరగు కె. జి. నంబియారుగారికి 4 వ మేజిస్ట్రేటు 2 నెలలు కఠినశిక్ష రూ 10 జరిమానా యివ్వనిచో ఒకవారం శిక్షవిధించిరి. తక్కిన వారికి యిదివరకే శిక్షపడినవి.

రాకపోకలు

హిందూ సంపాదకులు శ్రీ కె. శ్రీనివాసన్, స్వదేశమిత్రన్ సంపాదకులు శ్రీ సి. ఆర్. శ్రీనివాసన్, ఇండియన్ ఎక్స్‌ప్రెస్ సంపాదకులు శ్రీ ఆర్. ఎన్. గోయంకాగార్లు బొంబాయినుండి నిన్నరాత్రి చెన్నపురికి తిరిగి వచ్చిరి.

గౌ॥ న్యా॥ సి. కృష్ణరామన్ గారు, నిన్న సాయంత్రం పాలఘాటు వెళ్లెందు ఏ. కే. బాయన్ గారు అలసేపన్ సి. వి. రామన్ గారు బెంగుళూరుకు శ్రీ ఎస్. వై. కృష్ణస్వామి గారు విశాఖపట్నానికి వెళ్లిరి.

డబ్ల్యూ. స్కాట్ గ్రామగారు తిరువన్నామలైనుండి నిన్న చెన్నపురికి తిరిగి వచ్చిరి.

ఉద్యోగుల మార్పులు

శ్రీమతి ఇరిని హెచ్. లోగారు, గవర్నమెంటు స్కూల్సు ఇన్ స్పెక్టరేసు డిశంబరు 28 నుండి 16 నెలలు పిఠాపురం రైతులకు ముందు నెలవు ఉపయోగపడిరి.

కె. ఎం. నరసింహాచారిగారు, జిల్లా రిజిస్ట్రారు జనవరి 1 నుండి పింఛనుపై కొన్నిసర్. జనవరి 24 నుండి పింఛనుపై కొన్నిసర్. బార్డిబోనుగారిస్థానే సర్. హ్యూహండు గారికి ప్రభుత్వం ప్రధాన కార్యదర్శిపదవి స్థిరం చేయబడింది. ప్రస్తుతంవారు అధ్యాయిగరుగ నున్నారు.

హరిహరయ్యరు (65 సం॥) తేవ మనుమడు పేరున రేవను దత్తుకు పైకాన చున్నందుకు రూ 25 జరిమానా విధించబడిరి. ఆ బాలునితండ్రి పేరే యింటిలో నుండి బాలుని పేర రేవను దత్తుకు తీసుకొనుటయగ, తాతగారియింటికి అప్పుడప్పుడు ఆ బాలుడు భోజనానికి వస్తూవుండునను కారణమున, తాతగారు రేవనుకార్డులో ఆ బాలుని పేరు చేర్పించెను. అది నేరంగా శిక్షవిధించబడెను.

క్షామనిధి

ఆంధ్రపత్రికా కార్యాలయానికి వచ్చిన విరాళాల వివరం

మద్రాసు, డిశంబరు 21:—

శ్రీమతి కె. కే. పెట్టారు సతి	
వ్యాం	రు. 900-0-0
పిలాపల్లారు ఆంధ్రసమాజం	
కోళాధికారి వ్యారా మజి	
యార్గారు	రు. 181-6-0
చిలకలూరిపేట ఎ. యల్. టి.	
డి. కంపెనీ ఉద్యోగులు	రు. 20-0-0
ప. గో. జిల్లా చింతలపూడి	
బోర్డు మిడిల్ స్కూలు	
ఉపాధ్యాయులు విద్యార్థులు	రు. 11-0-0
బంగారపు మూర్తిలైన ముత్తెం	రు. 28,360-9-9
చెరకు	రు. 24,472-15-9

[ఈ మొత్తంలో నవంబరు 1 వ తేదిన రూ. 20,569-8-9 లున్నూ, డిసెంబరు 13 వ తేదిన రూ. 2846-15-0 లున్నూ, చెరకు మొత్తం రూ 23,416-7-9, ఆంధ్రపత్రికా కోశాధికారికి పంపబడినది. వరంగలు వర్తకులు శ్రీ చందా కొంతయ్యగారు మేము నివారణార్థమై మాకు పంపిన 24 గజాల నాలుగు పర్దీలను తానులు కూడ కోశాధికారికి ఇవ్వబడినవి.—సంపాదకులు]

మదరాసు గాయకవరిషత్తు

మదరాసు, డిశంబరు 21:— మదరాసు మ్యూజికు అకాడెమీ 17 వ వార్షికసభ మైలాపూరులో సుందరేశ్వర హాలునందు డిశంబరు 22 తేదీ సర్ ఎస్. రాధాకృష్ణనుగారిచే 5-30 గం. ప్రారంభించబడును. పల్లడం సంజీవరావుగారు అధ్యక్షతవహింతురు. శ్రీమతులు లక్ష్మి, సరస్వతీ రామసుబ్బులుల పాటకచేరీ జరుగును. నాటి నుండి జనవరి 2 వరకు పాటకచేరీ లుండును.

దేవదాస్ గాంధి తల్లిని సందర్శించెను

పూనా, డిశంబరు 20:— బిడ్డలతో సహా యిక్కడికి వచ్చిన శ్రీ దేవదాస్ గాంధి దంపతులు యీవాళ ఒక గంటసేపు శ్రీమతి కస్తూరిబాయి గాంధిగారి చెంత నుండిరి.

మద్రాసు అండ్ సదరన్ మహారాటా రైల్వే కంపెనీ, లిమిటెడ్.

(ఇంగ్లండులో స్థాపితము.)

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వేమీదనున్న రాజమండ్రి రనింగుషెడ్డువద్ద 1944 జనవరి 15 మొదలు 1945 మార్చి 31 వరకు పొద్దుపని నిర్వహించుటకు టెండర్లు కావలెను.

సంవత్సరమునకు నిర్వహింపవలసిన పరిమితి బాదాపు 67,000 టన్నులు.

టెండ్లు. | ఆఫీసరు.

రాజమండ్రి. | డిస్ట్రిక్టు లోకోమోటివ్ సూపరింటెండెంటు (పవరు) ఎం అండ్ ఎస్. ఎం. రైల్వే, బెజవాడ.

లోగడ అనుభవము అవసరము.

షెట్టు 1-8 రు 8/-ల చొప్పున ఇచ్చు అర్జీపరువద్ద పెట్టించవలెను. ఫారములు పట్టణాయి చేయబడును. (ఈ ప్రకటన వారానుచేయబడును)

టెండర్లు 1944 జనవరి 4-వ తేదీ మధ్యాహ్నము 12 గంటలకు మించకుండ పంపుకొనవలెను.

మద్రాసు, 15—12—43. | ఆర్. డి. కే. మేనార్డు, చీఫ్ ఆపరేటింగు సూపరింటెండెంటు.

నేటి ఉత్తమ నాటికలు వెల 1-0-0

నాటికల ఎంథాలజీ, తెనుగులో ఇదే మొదటిది.

తెనుగులో నేటివరకూ వచ్చిన తొమ్మండుగురు రచయితల ఉత్తమనాటికల సంపుటము.

సంపాదకులు: శ్రీపాద గోపాలకృష్ణమూర్తి, ఎం. ఏ. గారు

అన్ని బుక్కాపులలోను దొరకును. సరస్వతీ పవర్ ప్రెస్, రాజమండ్రి. ఆంధ్రాసీది

రైటు ఆనరబుల్ మార్క్విస్ ఆఫ్ జెట్‌లాండ్ ఎస్సు సెక్రటరీ ఆఫ్ స్టేట్ ఫర్ యిండియాగు, బెంగాలు గవర్నరుగా నున్న స్వయము యిట్లు ప్రశంసించిరి:—

"నేను 1920 సం॥ జుల్ 17-వ తేదీన శక్తి పదార్థములను సంపాదించితిని, వారు కొవధాలను ఫ్యాక్టరీలో భారీగా తయారు చేయడం జూచి చాలా ఆశ్చర్యపోతిని. మధురబాబు, పురాతన శాస్త్రవిధుల పద్ధతులను పరిశీలించి ప్రత్యక్షముగా కొవధాలను తయారు చేయుచున్నారు."

మృతసంజీవని సుర

పిత్తానికి, అన్నిరకాల లివర్ వ్యాధులకు, నరాలబలహీనత మొదలైన వ్యాధులకు దివ్యమైన ఆయుర్వేద బలవర్ధకాసవము. గొప్ప జబ్బుచేసి కొంచెం కొంచెంగా కోలుకుంటున్నవారికి ఉత్సాహంగా పని చేస్తుంది. పింటు రు. 2-8-0, క్వార్టు రు. 4-8-0. అది నీళ్లమీద తేల్లగా నుండును.

అధ్యక్షుడు మధుర బాబూజీ

శక్తి దేవ ఔషధాలయ, ఫక్కా.

ఇండియా, బర్మాలలో అంతటా బ్రాంచీలు కలవు.

ప్రొప్రయిటర్లు:—మధురబాబూజీ, లాల్ మోహన్, ఛత్రీంద్రమోహన్ ముఖోపాధ్యాయ, సర్వత్రి.

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, No. 7 Thambu Chetty Street, G.T. Madras.